క్లుప్తంగా

నేడు 'గడప గపడకు మన ప్రభుత్వం'

పాణ్యం: మండల కేంద్రంలోని సచివాలయం -2 పరిధిలో శుక్రవారం గడప గపడకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ దస్తగిరి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి పాల్గొననున్న కార్యక్రమానికి సచివాలయ సిబ్బంది, వలంటరీలు హాజరు కావాలన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

పాణ్యం: మండల పరిధిలోని తమ్మరాజుపల్లె-సిమెంట్ నగర్ గ్రామాల మధ్య ఘాట్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలైనట్లు హైవే పెట్రోల్ సిబ్బంది గురువారం తెలిపారు. సిమెంట్ నగర్‌కు చెందిన రవి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఎదరుగా వస్తున్న కారు ఢీకొంది. ప్రమాదంలో రవికి కాలు విరగడంతో 108 వాహనంలో కర్నూలు ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

గూడూరు చేరిన సైకిల్ యాత్ర


దివ్యాంగుడికి ఆర్థిక సాయం చేస్తున్న దృశ్యం

గూడూరు: రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలనే డిమాండ్‌తో శ్రీకాకుళానికి చెందిన దివ్యాంగుడు నీలి ప్రకాష్ చేపట్టిన సైకిల్ యాత్ర గురువారం గూడూరుకు చేరుకుంది. మూడు చక్రాల సైకిల్‌పై ఇచ్ఛాపురం నుంచి అనంతపురం వరకు యాత్ర చేపట్టినట్లు ప్రకాష్ చెప్పారు. ప్రత్యేక హోదా వస్తేనే పరిశ్రమలు వస్తాయని, యువతకు ఉపాధి లభిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కాగా దివ్యాంగుడిని జెడ్పీటీసీ మాజీ సభ్యుడు ఎల్.వెంకటేశ్వర్లు అభినందించి ఖర్చుల నిమిత్తం రూ.5 వేల ఆర్థిక సాయం చేశారు.

ఏపీఎఫ్ఆర్ఎస్ నుంచి మినహాయింపు ఇవ్వండి

కర్నూలు (టౌన్): నగరపాలక సంస్థలోని పారిశుద్ధ్యం, ఇంజినీరింగ్ విభాగాల్లో పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఫెషియల్ రికగ్నేషన్ సిస్టమ్ నుంచి మినహాయింపు ఇవ్వాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మునెప్ప డిమాండ్ చేశారు. గురువారం స్థానిక పాతబస్టాండ్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. స్మార్ట్ మొబైల్ యాప్‌లపై మున్సిపల్ కార్మికులకు ఎటువంటి అవగాహన లేదన్నారు. కార్మికులకు మినహాయింపు ఇవ్వకుంటే భవిష్యత్తులో ఆందోళలు ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు పులగం మద్దిలేటి పాల్గొన్నారు.

దత్తాత్రేయస్వామికి విశేష పూజలు


దత్తాత్రేయస్వామికి పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

శ్రీశైలంటెంపుల్: లోకకల్యాణం కోసం శ్రీశైలదేవస్థానం గురువారం సందర్భంగా ఆలయ ప్రాంగణంలోని త్రిఫల వృక్షం కింద వెలసిన శ్రీదత్తాత్రేయస్వామికి విశేషపూజలను ఈఓ, అర్చకులు నిర్వహించారు. పూజా కార్యక్రమాలు నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతి పూజ జరిపించారు.అనంతరం దత్తాత్రేయస్వామికి అభిషేకాధి,అర్చనలు చేసి ప్రసాదవితరణ గావించారు.

రోడ్డు ప్రమాదంలో వెటర్నరీ అసిస్టెంట్‌కు గాయాలు

జూపాడుబంగ్లా: రోడ్డు ప్రమాదంలో తాటి పాడు రైతు భరోసా కేంద్రంలో వెటర్నరీ అసిస్టెంటుగా విధులు నిర్వహిస్తున్న కోలె వెంకటరమణ తీవ్రంగా గాయపడ్డాడు. గురువారం నందికొట్కూరు నుంచి అతని స్వగ్రామమైన తంగెడంచకు ద్విచక్ర వాహనంపై తిరిగి వస్తున్నాడు. మార్గమధ్యలో ఏసర్ పెట్రోల్ బంకు వద్దకు రాగానే ఎదురుగా వచ్చిన మినీ ఆల్విన్ వెంకటరమణ బైక్‌ను ఢీకొంది. ప్రమాదంలో అతని కాలు విరగటంతో తీవ్రంగా గాయపడగా.. చికిత్సనిమిత్తం 108లో కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

శ్రీశైలం వన్‌టౌన్ కానిస్టేబుల్ హఠాన్మరణం

శ్రీశైలం: క్షేత్రపరిధిలోని వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న నవరత్నారావు (53)గుండెపోటుతో హఠాన్మరణం చెందారని వన్‌టౌన్ పోలీసులు గురువారం తెలిపారు. బుధవారం రాత్రి పోలీస్ స్టేషన్‌లో ఉండగా హఠాత్తుగా ఫిట్స్ రావడంతో వెంటనే దేవస్థానం వైద్యశాలకు తరలించామని చెప్పారు. అక్కడ డాక్టర్లు ప్రథమ చికిత్స నిర్వహించి ఫిట్స్ నివారించగలిగినప్పటికీ తీవ్రస్థాయిలో గుండెపోటు రావడంతో మృతి చెందినట్లు నిర్ధారించారని చెప్పారు. నంద్యాలలోని వారి బంధువులకు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. గురవారం ఉదయం ఆయన మృతదేహాన్ని శ్రీశైలం నుంచి నంద్యాలకు తీసుకువెళ్లినట్లు చెప్పారు. వన్‌టౌన్, టూ టౌన్ పోలీసులు ఆయన మృతికి నివాళులర్పించి, ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.




మేయర్ క్యాంపు కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న మేయర్ రామయ్య, సి.బెళగల్ గురుకులంలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, కోడుమూరులో జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ రూతమ్మ, జెడ్పీటీసీ సభ్యులు రఘునాథరెడ్డి

మదిమదిలో మువ్వన్నెల రెపరెపలు


సి.బెళగల్ కేజీబీవీ విద్యార్థినుల నృత్య ప్రదర్శన

గణతంత్ర వేడుకలను కోడుమూరు, పాణ్యం నియోజకవర్గాల వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి వందనం సమర్పించారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో స్వీట్లు పంచుకుని సంబరాలు చేసుకున్నారు. పాఠశాలల్లో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. వేడుకల సందర్భంగా నిర్వహించిన ఆటలపోటీల విజేతలకు అతిథులు బహుమతులు అందజేశారు.అలాగే పలు చోట్ల దాతలు పేదలకు, వి ద్యార్థులు దుస్తులు అందజేసి తమ ఉదారతను చాటుకున్నారు.

– కోడుమూరు/గూడూరు/సి.బెళగల్/పాణ్యం/కల్లూరు/కర్నూలు (న్యూటౌన్)/గడివేముల


గూడూరులో మాట్లాడుతున్న డిప్యూటీ తహసీల్దార్ గీతా ప్రియదర్శిని

- ఎమ్మెల్యే కాటసాని, మేయర్ రామయ్య
- ఘనంగా గణతంత్ర దినోత్సవం
- వాడవాడలా మువ్వన్నెల ఆవిష్కరణలు


ఓర్వకల్లు ఎంపీడీఓ కార్యాలయం వద్ద జెండా వందనం సమర్పిస్తున్న అధికారులు

కల్లూరు: రాజ్యాంగంలోని సమాఖ్య స్ఫూర్తితో సంక్షేమ పాలన అందిస్తున్నామని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, కర్నూలు నగర మేయర్ బీవై రామయ్య అన్నారు. గురువారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా వాడవాడలా మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. మేయర్ బీవై రామయ్య తన క్యాంపు కార్యాలయంలో, ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి 35వ వార్డులోని జెడ్పీ పాఠశాల, 29వ వార్డులోనూ జెండాను ఆవిష్కరించారు. కార్పొరేటర్ సంగాల సుదర్శన్‌రెడ్డి సహకారంతో పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులను అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సిద్దారెడ్డి రేణుకతో పాటు కార్పొరేటర్లు పాల్గొన్నారు.

- కల్లూరు తహసీల్దార్ టీవీ రమేష్‌బాబు, ఎంపీడీఓ జీవీ రమణమూర్తి తమ కార్యాలయాల వద్ద గణతంత్ర దినోత్సవం సందర్భంగా త్రివర్ణ పతాకాలను ఆవిష్కరించారు.
- ఉలిందకొండ పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ నల్లప్ప జాతీయ జెండాను ఆవిష్కరించి సెల్యూట్ చేశారు.
- గడివేముల ఎంపీడీఓ విజయసింహారెడ్డి, తహసీల్దార్ శ్రీనివాసులు తమ కార్యాలయాల్లో జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. జెడ్పీ హై స్కూల్‌లో జెడ్పీటీసీ సభ్యుడు ఆర్‌బీ చంద్రశేఖరరెడ్డి పాల్గొన్నారు.


కల్లూరు 29వ వార్డులో పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

- కోడుమూరులో తహసీల్దార్ తహసీల్దార్ శేషఫణి, ఎస్ఐ విష్ణునారాయణ, ఎంపీడీఓ చంద్రశేఖర్, ఎంఈఓ అనంతయ్య జెండాను ఆవిష్కరించారు.
- సి.బెళగల్‌లో నిర్వహించిన వేడుకల్లో ఎస్ఐ పీరయ్య, తహసీల్దార్ శివశంకర్‌నాయక్, ఎంపీడీఓ రాముడు, ఎంపీపీ బొంతల మునెప్ప పాల్గొన్నారు.
- ఓర్వకల్లులో తహసీల్దార్ శివప్రసాద్‌రెడ్డి, ఎస్ఐ మల్లికార్జున, ఎంపీపీ తిప్పన్న, జెడ్పీటీసీ సభ్యులు రంగనాథ్‌గౌడు, సర్పంచు తోట అనూష తదితరులు గణతంత్ర వేడుకల్లో పాల్గొన్నారు.


కోడుమూరు మండలం వర్కూరులో విద్యార్థులకు దుస్తులు అందజేస్తున్న అచ్చిరెడ్డి గారి ఈశ్వరరెడ్డి



కర్నూలు ఎంపీడీఓ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరలో పాల్గొన్న కర్నూలు ఎంపీపీ వెంకటేశ్వరమ్మ, అధికారులు


కల్లూరులో జెండాను ఆవిష్కరిస్తున్న ఎంఈఓ శ్రీనివాసులు


పాణ్యం మండలం కొండజూటూరులో మాట్లాడుతున్న జెడ్పీటీసీ సభ్యురాలు సరళమ్మ




గడివేములలో జెండాకు వందనం చేస్తున్న తహసీల్దార్ శ్రీనివాసులు, గడివేముల కేజీబీవీ విద్యార్థుల విన్యాసాలు,పాణ్యంలో జెండాను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ మల్లికార్జునరెడ్డి

గరుడ వాహనంపై శ్రీవారు

కర్నూలు కల్చరల్: సంకల్ బాగ్ హరి హర క్షేత్రంలో నిర్వహిస్తున్న శ్రీదేవి భూదేవి సహిత శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ 17వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదో రోజు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి అభిషేకం, సరస్వతి హోమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్వామివారిని గరుడ వాహనంపై పుర వీధుల్లో ఊరేగించారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి, ఎస్వీ విజయ మనోహరి పూజల్లో పాల్గొన్నారు. కర్నూలు నగర బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కల్లె చంద్రశేఖరశర్మ, కార్యదర్శి హెచ్.కె. రాజశేఖర్ రావు, ఏపీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర కోశాధికారి హెచ్‌కె మనోహర రావు, కమిటీ సభ్యులు, మహిళా సేవా దల్, వాయుసేన సేవా దల్ సభ్యులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో విగ్రహ ప్రతిష్ఠ

ఓల్డ్‌సిటీలోని లలితా పీఠంలో గురువారం శ్రీవారాహి అమ్మవారు, శ్రీ రాజ శ్యామల అమ్మవారు, శ్రీ వెంకటేశ్వర స్వామి వార్ల విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం విశేషంగా జరిగింది. వేద పండితులు మామిళ్లపల్లి జగన్మోహన్ శర్మ ఆధ్వర్యంలో విగ్రహాల ప్రతిష్ఠ చేపట్టారు. లలితా పీఠం పీఠాధిపతులు మేడా సుబ్రహ్మణ్య స్వామి అనుగ్రహ భాషణం చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పూజల్లో పాల్గొన్నారు.


స్వామి వారి రథాన్ని లాగుతున్న భక్తులు

ఘనంగా వసంత పంచమి

కర్నూలు కల్చరల్: జిల్లాలో వసంత పంచమి వేడుకలు ఘనంగా జరిగాయి. నన్నూరు సర్వస్వతి ఆలయం, కర్నూలు గో సంరక్షణ శాల, ఓల్డ్‌సిటీలోని లలితా పీఠం, సంకల్ భాగ్ హరిహర క్షేత్రం, సూర్యనారాయణ స్వామి ఆలయం, పలు విద్యా సంస్థల్లో గురువారం మాఘ శుద్ధ పంచమిని పురస్కరించుకొని జ్ఞాన స్వరూపిణి సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నారులకు అక్షరాభ్యాసాలు చేయించారు. నన్నూరు సమీపంలోని సరస్వతీ దేవి ఆలయంలో తెల్లవారు జామునుంచే అమ్మవారికి అభిషేకం, సర్వసతి హోమాలు, సామూహిక అక్షరాభ్యాసాలు చేయించారు. భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. నాగిరెడ్డి రెవెన్యూ కాలనీలోని సాయిసుబ్బయ్య రవీంద్ర పాఠశాల, కేవీఆర్ పాఠశాల, విజ్ఞాన పీఠంలో వేడుకలు నిర్వహించారు. ఆవోపా ఆధ్వర్యంలో గోశాలలో నిర్వహించిన వేడుకల్లో ఆవోపా చీఫ్ కన్వీనర్ నాగేశ్వరరావు, అధ్యక్షులు యుగంధర్ శెట్టి పాల్గొన్నారు.


గోశాలలో అక్షరాభ్యాసం..


రవీంద్ర పాఠశాలలో అక్షరాభ్యాసం చేయిస్తున్న పండితులు

ఐటీడీఏ పాఠశాలకు ఉపాధ్యాయుడి నియామకం

మహానంది: పేదరికంలో ఉంటూ అడవితల్లినే నమ్ముకుని జీవనం సాగిస్తున్న గిరిజనులకు ఇచ్చిన హామీని ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి నెరవేర్చారు. గాజులపల్లె రైల్వేస్టేషన్ గ్రామంలోని ఐటీడీఏ పాఠశాలలో సుమారు ఆరు నెలలుగా ఉపాధ్యాయులు లేకపోవడంతో అక్కడ విద్యనభ్యసిస్తున్న గిరిజన విద్యార్థులు ప్రభుత్వ యూపీ పాఠశాలలో చేరారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో సమస్య తెలుసుకున్న ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి విషయంపై ఐటీడీఏ పీఓ, ఉన్నతాధికారులతో మాట్లాడారు. ఈ మేరకు ఐటీడీఏ పాఠశాలకు అహోబిలంలో గిరిజన ఆశ్రమ పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయుడు పద్మనాభరావును గాజులపల్లె ఆర్ఎస్ ఐటీడీఏ పాఠశాలకు డిప్యూటేషన్‌పై నియమించారు. దీంతో సుమారు ఆరు నెలల తర్వాత మళ్లీ చెంచుగూడెంలో పాఠశాలలో విద్యార్థులు చేరడం, ఉపాధ్యాయులు రావడంతో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు.

ఆధ్యాత్మిక మార్గం అనుసరణీయం



హాజరైన భక్తులు, వేదికపై మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

ఓర్వకల్లు:ప్రజల కష్టాలు తొలగాలంటే ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక మార్గాన్ని అనుసరించాలని శ్రీ త్రిదండి చిన్న శ్రీరామన్నారాయన రామానుజ జీయర్(చిన్న జీయర్)స్వామి అన్నారు. గురువారం మండలంలోని తిప్పాయపల్లె గ్రామంలో నూతనంగా చేపట్టిన భూనీళా సమేత వేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి చిన్న జీయర్ స్వామి శంకుస్థాపన చేశారు. గ్రామానికి చెందిన భైరాపురం శ్రీలత, రామమోహన్‌రెడ్డి ఆహ్వానం మేరకు చిన్న జీయర్ స్వామితో పాటు ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ మురళీధర్‌రెడ్డి, కేడీసీసీ బ్యాంక్ మాజీ చైర్మన్ మల్లికార్జునరెడ్డి కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్న జీయర్ స్వామి మాట్లాడుతూ మానవుడు ప్రశాంతగా జీవించాలంటే చుట్టూ ఉన్న ప్రకృతిని పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.పంచభూతాలైన గాలి, నీరు, అగ్ని, ఆకాశం, భూమిని కలుషితం కాకుండా చూసుకున్నప్పుడే మనుషులకు సంపూర్ణ ఆయురారోగ్యం లభిస్తుందన్నారు. స్వార్థ ప్రయోజనాలు పెరుగుతున్న ప్రస్తుత తరుణంలో ప్రతిఒక్కరూ భక్తి భావాలు పెంపొందించుకోవాలన్నారు. ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి మాట్లాడుతూ టీటీడీ ఆర్థిక సహకారంతో రూ.10 లక్షల ఖర్చు చేసి ఎస్సీ ,ఎస్టీలకు దివ్యదర్శనం పేరుతో ఉచిత బస్సుల ద్వారా శ్రీవారి దర్శనం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నందికొట్కూరుకు చెందిన లలితశ్రీ చేసిన కూచిపూడి నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. కార్యక్రమంలో కార్యనిర్వాహకులు భైరాపురం రామమోహన్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు రంగనాథ్ గౌడు, సర్పంచు కృష్ణవేణమ్మ తదితరులు పాల్గొన్నారు.

మార్గం సుగమం.. ప్రయాణం సురక్షితం

- రూపు రేఖలు మారిన పెసరవాయి రహదారి

గడివేముల:మారుమూల గ్రామాల రహదారులు అభివృద్ధి చెందితేనే రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయన్న నానుడిని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిజం చేస్తున్నారు. పల్లె రోడ్లకు నిధులు కేటాయిస్తూ కొత్త రోడ్లు వేయిస్తున్నారు. పాత రోడ్లకు ప్యాచ్‌వర్క్‌లు చేయిస్తూ మెరుగుపరుస్తున్నారు. అందులో భాగంగా గతంతో గుంతల మయంగా ఉన్న బూజునూరు బాట - పెసరవాయి రోడ్డును రూ.2 కోట్లతో బాగు చేయించి ప్రయాణాన్ని సురక్షితం చేయించారు.


పెసరవాయి రహదారి నాడు గుంతలయంగా ఉన్న రోడ్డు (ఫైల్)



నిధులు కేటాయించడంతో బాగుపడిన బూజునూరు-పెసరవాయి రహదారి నేడు

నరకం అనుభవించాం

గతంలో బూజునూరు బాట వద్ద నుంచి మా గ్రామానికి వెళ్లాలంటే చాలా ఇబ్బందులు పడేవాళ్లం. ఏడు కిలోమీటర్ల ప్రయాణించాలంటే 45 నిమిషాలు పట్టడంతో పాటు నరకం అనుభవించేవాళ్లం. ప్రభుత్వం నిధులు మంజూరు చేసి తారురోడ్డు వేయడంతో ఆ బాధలు తొలగిపోయాయి.

– శేఖర్, సర్పంచ్, పెసరవాయి గ్రామం

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు



మా ఊరి రోడ్డు కొన్ని రోజుల నుంచి అడుగుకో గుంత అన్న చందంగా ఉండేది. పలుమార్లు ప్రమాదాలు కూడా జరిగాయి. రోడ్డు పరిస్థితిని, గ్రామస్తులు పడుతున్న అవస్థలను చూసి అధికారుల దృష్టికి తీసుకెళ్లి రోడ్డును మంజూరు చేయించిన పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డికి కృతజ్ఞతలు.

– నిరంజన్‌రెడ్డి, పెసరవాయి గ్రామం

నాణ్యతలో రాజీలేదు

బూజునూరు బాట వద్ద నుంచి పెసరవాయి మీదుగా వేల్పనూరు గ్రామం వరకు రోడ్డు అధ్వాన్నంగా ఉండటంతో ప్రభుత్వం రూ.2 కోట్లు కేటాయించింది. రోడ్డు నాణ్యతలో రాజీ లేకుండా పనులు చేయించాం. గతంలో రోడ్డు గుంతలమయంగా ఉండటంతో అంచనాలు వేసి ప్రభుత్వానికి నివేదికలు పంపాం. నిధులు మంజూరు కావడంతో ప్రణాళిక ప్రకారం సకాలంలో పనులు పూర్తిచేశాం.

– సురేష్, డీఈ ఆర్‌అండ్‌బీ శాఖ